సంపూర్ణత సంవత్సరము 01.10.2014

## సంపూర్ణ సమర్పణత - 1

**1. స్వమానము** – నేను బ్రహ్మాబాబా సమానంగా సంపూర్ణ సమర్పిత ఆత్మను.

– అన్నిటినీ సమర్పణ చేసినప్పుడే బాబా మరియు దాదా సమానంగా అయ్యారు, సమర్పణతో సెకండులో సమానత వచ్చింది. అలా ఫాలో ఫాదర్.

**2. యోగాభ్యాసం** –

1. 'భోగ్‌ను బాబా ముందు అర్పించినప్పుడు అందులో శక్తి నిండుతుంది అలాగే ప్రతి సంకల్పము, ప్రతి మాట, ప్రతి కర్మ మరియు ప్రతి అడుగును బాబాకు అర్పించండి. ఎంతగా అర్పించే సంస్కారము ఉంటుందో అంతగా శక్తిశాలి దర్పణంగా అవుతారు.'
2. 'బాబా స్మృతి అంటే బాబా కర్తవ్య స్మృతి ఉండాలి.'
3. 'శ్వాస శ్వాసలో స్మృతి ఉండటాన్నే సంపూర్ణ సమర్పణ అని అంటారు. ఒక్క శ్వాస కూడా విస్మృతితో ఉండకూడదు. ఇలా శ్వాస శ్వాసలో స్మృతిలో ఉండేవారు అంటే దేహ అభిమానాన్ని కూడా సమర్పణ చేసేవారే సంపూర్ణ సమర్పణులు.'

   **– శివ భగవానువాచ**

**3. ధారణ - సంపూర్ణ సమర్పణత**

– సంపూర్ణ సమర్పణత అంటే మన్మనాభవ స్థితిలో స్థితి అయ్యి ఉండటము.

– సంపూర్ణ సమర్పణత అంటే మాయకు బలి కాకుండా, ఈశ్వరీయ శక్తిలో బలశాలిగా అవ్వడము.

**4. చింతన -**

– సంపూర్ణ సమర్పిత బ్రహ్మాబాబా శబ్ద చిత్రాన్ని తయారు చెయ్యండి. వారిని చూస్తూ వారిలా మారండి.

**5. తపస్వీల కొరకు** – ప్రియమైన తపస్వీకుల్లారా! సంపూర్ణ సమర్పణ కోసం మూడు శిక్షణలు గుర్తుంచుకోమని ప్రియమైన బాబా మహావాక్యాలను పలికారు – ఒకటి, మనసు కోసం లభించిన శిక్షణ ఏమిటంటే దేహ సహితంగా దైహిక సంబంధాలన్నిటినీ త్యాగం చేసి మామ్ ఏకమ్ గుర్తు చెయ్యండి. రెండు, వాచ కోసం లభించిన శిక్షణ ఏమిటంటే నోటితో సదా రత్నాలనే రానివ్వండి మరియు జ్ఞాన రత్నాలను దానం చెయ్యండి. మూడు, కర్మణ కోసం గుర్తుంచుకోవలసిన విషయమేమిటంటే 'నేను ఏ కర్మను చేస్తానో నన్ను చూసి అందరూ చేస్తారు' మరియు 'ఏమి చేస్తానో అదే పొందుతాను'. ఈ మూడు శిక్షణలు గుర్తుంచుకోవడం ద్వారా అవినాశీ సంపూర్ణ సమర్పణ లిస్టులోకి వచ్చేస్తారు.